పోరాటాల ద్వారా హక్కులు సాధించుకుందాం

సిపిఐ జిల్లా నాయకులు చాపర వెంకటరమణ

విశాలాంధ్ర-పలాస: కేంద్రంలో పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం దేశంలో రైతుల నడ్డి విరిచే చట్టాలు తీసుకొచ్చారని, రైతుల ప్రాణాలు తీస్తున్నారని, తమ హక్కులను పోరాటాల ద్వారానే సాధించుకుంటామని సిపిఐ జిల్లా నాయకులు చాపర వెంకటరమణ, పలాస నియోజకవర్గ సిపిఐ కన్వీనరు చాపర వేణుగోపాల్, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దిల వినోద్, సిపిఐ ఎం.ఎల్ న్యూడెమాక్రసీ నాయకులు తామాడ సన్యాసిరావులు అన్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన రైతు సంఘాల ట్రేడ్ యూనియన్ల సమన్వయ సమావేశం పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా బ్లాక్‌డే నిర్వహించారని, పిలుపు మేరకు మంగళవారం కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద బ్లాక్ డే నిరసనను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు మాట్లాడుతూ రైతు ఉద్యమం సందర్భంగా లకిమ్‌పూర్ కేరి వద్ద కాల్పులు జరిపి రైతుల ప్రాణాలు బలి తీసుకున్న ఘటనకు బాధ్యుడైన మంత్రి అజయ్‌కుమార్‌ను బర్తరఫ్ చేయనందుకు నిరసనగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత విద్యుత్ సవరణ పేరుతో రైతుల పొట్టలు కొట్టాలని చూస్తున్నారని, వీటిని చూస్తూ రైతాంగం మౌనం వహించదని, పోరాటాల ద్వారానే తమ హక్కులను సాధించు కుంటుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రైతుల ప్రాణాలు పోవడానికి కారణమైన మంత్రిని బర్తరఫ్ చేసి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతుల పోరాటాలు మరింత ఉధృతంగా సాగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో జి.వాసు, నాగేశ్వరరావు, సి.హెచ్.రావు, హెచ్.శంకరరావు, కార్మికులు, రైతులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ : వ్యవసాయ నల్ల చట్టాలు రద్దు చేస్తాం, రైతులు కోరుతున్న డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఏడాది కావస్తున్నా అవి అమలులోకి రాకపోవడంతో సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసన సందర్భంగా బ్లాక్ డే మంగళవారం కాశీబుగ్గ పాత బస్టాండ్ వద్ద గల గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఎన్.గణపతి, ఎఐకెఎం నాయకులు ఎం.రామారావు, జీడి రైతు సంఘం కన్వీనరు తెప్పల అజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

ప్రజాసంఘాల ఇళ్లల్లో ఎన్‌ఐఎ సోదాలను ఖండిస్తున్నాం

విశాలాంధ్ర-పలాస : తెలుగు ఉభయ రాష్ట్రాల్లో ప్రజాసంఘాల ఇళ్లల్లో ఎన్‌ఐఎ అధికారుల సోదాలను తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా పౌర హక్కుల సంఘం అధ్యక్షులు వత్రి దానేస్, ఉపాధ్యక్షులు పిండి వెంకటరావు, కార్యదర్శి ఫకీర్‌నాయుడు, సహాయక సోమనాథం రామారావు, రామనాయుడు, జిల్లా కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో ఖండించారు. పౌర హక్కుల రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కిలారి ఈశ్వరరావు, కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిస్క కిష్టయ్య, కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా బాధ్యులు ప్రభాకర్, దేశభక్తి ప్రజాతంత్ర ఉద్యమం రాష్ట్ర నాయకులు సాలిన వీరాస్వామి, అమరుల బంధుమిత్రుల సంఘం రాష్ట్ర బాధ్యులు జోగి కోదండ, మద్దు ధనలక్ష్మి ఇళ్లపై సోదాలు చేయడం దారుణమన్నారు. ప్రజా సంఘాలలో పని చేస్తున్నటువంటి కార్యకర్తలకు వాళ్ల కుటుంబ సభ్యులకు భయభ్రాంతులను చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగ బద్ధమైన హక్కులను కాలరాస్తున్నారని, ఎవరెవరుతో సంబంధాలు ఉన్నాయని తప్పుడు అభియోగాలు మోపి అక్రమ సోదాలు చేయడం అప్రజాస్వామిక చర్యని అభివర్ణించారు.

ప్రజారోగ్యానికి ప్రథమ ప్రాధాన్యం

రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: ప్రజారోగ్యానికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నామని రెవెన్యూ శాఖా మంత్రిలు ధర్మాన ప్రసాదరావు అన్నారు. మండలంలోని కళింగపట్నం, మత్స్యలేశం గ్రామాల్లోని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను ఆయన ప్రారంభించి అక్కడి రోగులతో మాట్లాడారు. జగనన్న ఆరోగ్య సురక్షను ఐదు అంచెలుగా నిర్వహిస్తున్నామని దీనిని అంతా వినియోగించుకోవాలని పిలుపు ఇచ్చారు. విద్యవైద్యం ప్రథమ ప్రాధాన్యాలుగా తమ ప్రభుత్వం ఎంచుకుని పనిచేస్తున్నదని, ఈ రెండు రంగాలకూ అధికంగా నిధులు వెచ్చిస్తున్నామని అన్నారు. తద్వారా ఆయా రంగాల్లో మంచి ఫలితాలు పొందగలిగామని తెలిపారు. పాలనలో వస్తున్న మార్పులను అర్థం చేసుకోవాలని మంత్రి ప్రసాదరావు తెలిపారు. తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్, డిసిఎంఎస్ గోండు కృష్ణ మూర్తి, ఎంపిపి గొండు రఘురాం, మండల వైఎస్‌ఆర్సీపీ అధ్యక్షులు పీస గోపి, నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణ మూర్తి, ఎంపిడిఓ, ఎంఆర్వో, డాక్టర్ బి తిరుమల రావు, సర్పంచులు బి లలిత, రాజు, మార్పు పృథ్వి, కొయ్యాన నాగభూషణం, కెప్టెన్ ఎరన్న, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా జగనన్న పరిపాలన

ఎంఎల్‌సి నర్తు రామారావు

విశాలాంధ్ర-కవిటి : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేసి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా జగనన్న పరిపాలన సాగిస్తున్నారని స్థానిక సంస్థల శాసన మండలి సభ్యులు నర్తు రామారావు అన్నారు. మేరకు మంగళవారం మండలంలోని లండారిపుట్టుగ, కొత్తపుట్టుగ గ్రామంలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్ తో కలిసి ఎమ్మెల్సీ నర్తు రమారావు చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామారావు మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఇటువంటి కార్యక్రమాన్ని పేదల కోసం ఏ ప్రభుత్వం కూడా చేపట్టలేదని అన్నారు.పేదల పెన్నిధి జగనన్న అని తెలియజేశారు.అనంతరం కొత్తపుట్టుగ గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా గర్భిణీ బాలింతలకు జగనన్న సంపూర్ణ పోషణ కిట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇచ్ఛాపురం మున్సిపాలిటీ చైర్పర్సన్ పిలక రాజ్యలక్ష్మి సంతు,తడక జోగారావు, ఇప్పిలి కృష్ణా రావు, నర్తు నరేంద్ర యాదవ్,నర్తు చామంతి, పిఎసిఎస్ చైర్మన్ దేవరాజ్ సాహూ,మండల కో ఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, రాజపురం సర్పంచ్ సనపల జానకిరావు, పిన్నింటి మోతిలాల్ తిలక్, కృష్ణ రెడ్డి, వల్లయ్య, పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంలో కషాయాలు తయారీ

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : మండలం పూడివలస గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో కొంతమంది మహిళా సంఘ సభ్యులు బ్రహ్మాస్త్రం అనే కషాయాన్ని తయారు చేసుకున్నారు. ఈ సందర్భంగా యూనిట్ ఇన్‌ఛార్జి రజనీ మాట్లాడుతూ రైతులతో వరిలో వచ్చే పురుగులు నివారణకు కషాయం తయారు చేయించామని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో కషాయాలను చాలా సులువుగా తయారు చేసుకోవచ్చునని ఇవి పంటలపై పిచికారి పుకులను మరియు తెగుళ్లను నియంత్రించవచ్చునని అన్నారు. మా సిబ్బంది గ్రామాలలో క్షేత్రస్థాయిలో రైతులుతో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను తెలియజేస్తూ ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ఎక్కువ విస్తీర్ణంలో సాగయ్యేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అయినా పూర్ణ, యాదగిరి మరియు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సుందరరావుకు 'గురువు స్పందన అవార్డ్'

విశాలాంధ్ర-నరసన్నపేట: మండలంలోని సుందరాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన హిందీ ఉపాధ్యాయులు, సంతోష్‌కుమార్ గురువు స్పందన అవార్డ్‌కు ఎంపికయ్యారు. ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించి, తద్వారా వారు పరీక్షల్లో విశేష ప్రతిభ కనబర్చినట్లు చేసేందుకు ఈ అవార్డు ప్రతీ ఏటా అందిస్తారు. సోమవారం సాయంత్రం విశాఖపట్నంలో ఆంధ్రా యూనివర్శిటీ ప్రాంగణంలో జరిగిన స్పందన ఇంటర్నేషనల్ వారు ఈ అవార్డ్‌ను సంతోష్‌కుమార్‌కు అందచేశారు. ఈ కార్యక్రమంలో మేయర్, ఆంధ్రా యూనివర్శిటీ ఛాన్సలర్లు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయికి ఎంపికైన పోలవరం విద్యార్థులు

విశాలాంధ్ర-టెక్కలి : టెక్కలి మండలం పోలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగిన స్కూల్ గేమ్స్‌లో పాల్గొన్న క్రీడాకారులు వాళ్ల ప్రదర్శనతో రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడంతో ప్రధానోపాధ్యాయులు విలియమ్స్ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి గేమ్స్ అయినటువంటి తైక్వాండో క్రీడలో యస్ జోషిత, బి.మాధురి, జూడో క్రీడలో దీక్షిత, నెట్ బాల్ క్రీడలో నవదీప్, కిషోర్, రాధిక, రగ్బీ క్రీడలో రేవంత్, భాస్కర్, కావ్య రాష్ట్ర స్థాయిలో జరగబోయే పోటీలకు ఎంపికయ్యారని వ్యాయామ ఉపాధ్యాయులు పాండవులు జగదీశ్వరరావు తెలియజేశారు. రాష్ట్రస్థాయిలో పాల్గొనే విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

21వ రోజుకు చేరిన టీడీపీ రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-పలాస: కాశీబుగ్గలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీలు మంగళవారంతో 21వ రోజుకు చేరుకున్నాయి. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో యార్లగడ్డ వెంకన్నచౌదరి, తమ్మినేని ధనంజయ, ఆరియాపల్లి ప్రభుదాసు, శేషు, వంక రామారావు, సార జోగారావు, మురిపింటి నారాయణ, కోనేరి ఆదినారాయణ, బి.విజయ్, సూర్యనారాయణ, మామిడి అప్పారావు, పుచ్చ హేమంత్, కోత సాయి, ఢిల్లీ, బన్నీలు పాల్గొన్నారు.

మిశ్రోకు గురు పురస్కారం పట్ల హర్షం

విశాలాంధ్ర-ఎల్ఎన్‌పేట: విశాఖపట్నంలోని ఆంధ్రయూనివర్సిటీ, టి.ఎల్.ఎన్ సభా వేదిక నందు స్పందన ఇదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ట్రెండ్ ట్రీచర్స్ రిలేషన్ షిప్ ఇన్ ఎడ్యుకేటింగ్ ఫర్‌నేషర్ డెవలప్‌మెంట్ కార్యక్రమం నందు లయన్ డా॥ఎం.కె మిశ్రో గురు పురస్కారము చేసారు. ఈ కార్యక్రమం నందు స్పందన ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ డా॥కె శ్యామూల్ రెడ్డి ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. డా॥మిశ్రోకు పురస్కారం రావడం పట్ల,మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం

ఐకమత్యంగా పనిచేయాలి

ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

విశాలాంధ్ర-సంతబొమ్మాళి... పార్టీ కోసం అందరూ కలిసి ఐకమత్యంగా పనిచేయాలని ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ రావు అన్నారు. మంగళవారం భావనపాడు గ్రామంలో కార్యకర్తలుతో కలిసి కాసేపు ముచ్చటించారు. ఆయనతోపాటు మండల వైకాపా పార్టీ అధ్యక్షుడు జీరు బాబూరావు, నౌపడ పంచాయతీ సర్పంచ్ పిలక బృంద రవికుమార్, భావనపాడు పంచాయతీ సర్పంచ్ బుడ్డా మోహన్ రెడ్డి, ఎంపీటీసీ బుడ్డా రాజ్యలక్ష్మి, గోవిందాపురం సర్పంచ్ రెయ్యి రామిరెడ్డి, రంకుహనుమంతు పురం పంచాయతీ సర్పంచ్ ఎన్ని మన్మధరావు, నౌపడ పంచాయతీ మాజీ సర్పంచ్, సీనియర్ పార్టీ నాయకులు పీరుపల్లి రాజశేఖర్, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భావన పాడు పంచాయతీ పెద్దలు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధి బాధితునికి పెన్షన్ మంజూరు

విశాలాంధ్ర-కొత్తూరు : మండలం నేరడి పంచాయితి ఉప్పరపేట గ్రామానికి.చెందిన కిడ్నీ వ్యాధి బాధితుడు తెంగిల్ల రామారావుకు సికెడీయు పెన్షన్ నెలనెలా 10 వేల రూపాయిలు మంజురయింది. మంజూరైన ఈ మొదటి నెల పెన్షన్ నగదు ను గ్రామ సర్పంచ్ ప్రతినిధి నక్కా వెంకటరావు మంగ్లవారం అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

విశిష్ట రచనలతోనే సమాజ వికాసం ఎస్ఐ -1, 2

విశాలాంధ్ర-టెక్కలి : విశిష్ట రచనలతోనే సమాజ వికాసం సాధ్యమని టెక్కలి ఎస్ఐ-1,2 లు తెలిపారు. టెక్కలి అంబేద్కర్ జంక్షన్ లో ఏర్పాటు చేసిన విశాలాంధ్ర సంచార పుస్తక విక్రయ శాలను టెక్కలి ఎస్ఐ-1 రామకృష్ణ, ఎస్ఐ-2 రమేష్‌బాబు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తమ సాహిత్యం చదవడం ద్వారా మనోవికాసం సిద్ధిస్తుందని, మంచి పుస్తకాలు విజ్ఞానాన్ని పెంపొందిస్తాయన్నారు. సుదీర్ఘ కాలంగా విశాలాంధ్ర ప్రచురణాలయం రెండు తెలుగు రాష్ట్రాలకూ సేవలందిస్తూ ఉందని, ముఖ్యంగా సామాజిక మార్పును కోరుతూ మంచి సాహిత్యం ప్రచురించి ఎందరెందరో వర్ధమాన రచయితలను ప్రోత్సహిస్తోందని కితాబిచ్చారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాహిత్యంలో అనేక మార్పులు వస్తున్నాయని, వాటికి అనుగుణంగా కొత్తకొత్త పంథాలో రచనలు వస్తున్నా యని, వాటినన్నంటినీ తెలుసుకుని, తెలుగు సాహిత్య వికాసానికి అంతా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు పుస్తక పఠనం అలవర్చాలని, బాల్యం నుంచి పుస్తకాలను ముఖ్యంగా నీతి కథలను,అలానే విలువలు పెంపొందింపజేసే పద్య సాహిత్యాన్ని వారితో చదివింపజేయాలని కోరారు. మంచి సాహిత్య అధ్యయనం కారణంగా జీవితంలో ఎన్నో ఒత్తిళ్లను అధిగమించడం సాధ్యమన్నారు. సాహిత్యం చదివించడంతో పాటు వారి ఊహాశక్తిని వ్యక్తీకరించే విధంగా చిన్న కథలు రాయించేందుకు కూడా వారిని ప్రోత్సహించాలని అందుకు పాఠశాలలో ఉపాధ్యాయులు కూడా సహకరించా లని కోరారు. శైశవ దశలో విలువలతో కూడిన విద్య అందించడం ఎంతో ముఖ్యమని, అందుకు విశాలాంధ్ర లాంటి సంస్థలు ప్రచురించే సాహిత్య పుస్తకాలు దోహదపడ తాయన్నారు. లాభాపేక్ష లేకుండా వ్యాపారం చేయడం అన్నది విశాలాంధ్రలో ఉన్న గొప్ప లక్షణమని కొనియాడారు. బాల సాహిత్యమే కాదు కథా సాహిత్యం, నవలా సాహిత్యం, శాస్త్ర సాంకేతిక విద్యకు సంబంధించిన పుస్తకాలు (సైన్సు రచనలు, ఆధునిక పరిశోధనలు), వీటితో పాటే ప్రపంచ సాహిత్యం, అనువాద సాహిత్యం, వ్యక్తిత్వ వికాస పుస్తకాలు ఇక్కడ లభ్యం కావడం ఆనందంగా ఉందని చెప్పారు. అలానే చట్టాలకు సంబంధించి అవగాహన కల్పించే పుస్తకాలు, నిత్య జీవితంలో న్యాయ శాస్త్రంపై అవగాహన కల్పించే పుస్తకాలు, వీటితో పాటే ప్రసిద్ధ రచనలు ఇక్కడ దొరుకుతున్నా యని చెప్పారు. పాఠకులు గొప్ప సాహిత్యాన్ని ఆదరించి ఇటువంటి సంస్థలను ప్రోత్స హించాలని పిలుపు ఇచ్చారు. స్టాల్ నిర్వాహకులు మాట్లాడుతూ ఏటా సంచార పుస్తక విక్రయ శాల ద్వారా జిల్లావ్యాప్తంగా తిరుగుతూ, మంచి పుస్తకాలను పాఠకులకు చేరవేయడం ఆనందంగా ఉందని అన్నారు. పుస్తకాలయ నిర్వహణ, ప్రచురణాంశాలు అన్నవి ఖరీదుతో కూడుకుని ఉన్నప్పటికీ తాము నిబద్ధతతో కొనసాగిస్తున్నామని, ఇందుకు తమ సంస్థ ఎంతో బాధ్యతాయుతంగా పనిచేస్తోందని తెలిపారు. శ్రీశ్రీ, తిలక్,చలం రచనలకు మంచి గుర్తింపు, గౌరవం ఉన్నాయని, ఇప్పటికీ మహా ప్రస్థానం పుస్తకం (శ్రీశ్రీ కవితా సంకలనం) కొనుగోలు చేసి,ఆ కవిత్వాన్ని ఆస్వాదిస్తున్నారని తెలిపారు. మంచి సాహి త్యానికి కాలదోషం పట్టదనేందుకు ఉదాహరణే మహా ప్రస్థానం అని అన్నారు. అలానే గుడిపాటి వెంకటా చలం సమగ్ర సాహిత్యం కూడా అందుబాటులో ఉందన్నారు. వీటితో పాటే భక్తి రస ప్రధాన పుస్తకాలు కూడా ఉన్నాయని, ఆధ్యాత్మిక పుస్తకాలకు, ఆధునిక సాహిత్య పుస్తకాలకూ నెలవు విశాలాంధ్ర అని తెలి పారు. నాలుగు రోజులపాటు టెక్కలి నియోజకవర్గ కేంద్రంలో ఈసంచార పుస్తక విక్రయశాలను నిర్వహి స్తామని, సాహిత్యాభిలాషులు, పుస్తక ప్రేమికులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిహెచ్ పిఎస్ జిల్లా సమితి ప్రధాన కార్యదర్శి యడ్ల గోపి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖరావు, విశాలాంధ్ర ఇన్‌చార్జ్ ఎండి నషీర్ ఖాన్, ఏఎస్ఐ, పోలీస్ సిబ్బంది విశాలాంధ్ర పాఠకులు పాల్గొన్నారు.

లాఖింపూర్ ఖేరి ఘటనలో నిందితులను ఉరి తీయాలి

- కేంద్ర మంత్రి అజయ్ మిశ్రాను భర్తరఫ్ చేయాలి
- ఏ.ఐ.టి.యు.సి.డిమాండ్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: రైతాంగ సమస్యలు పరిష్కరించాలని,మూడు నల్ల చట్టాలు రద్దు చేయాలని శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఉద్యమకారులను కారుతో తొక్కించిన సంఘటనకు ప్రధాన కారకుడు కేంద్ర సహాయ మంత్రి అజయ్ మిశ్రా కుమారుడును కఠినంగా శిక్షించి, బాధిత రైతు కుటుంబాలను తక్షణమే ఆదుకోవాలని సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి, ఏ.ఐ.టి.యు.సి.శ్రీకాకుళం జిల్లా సమితి డిమాండ్ చేసింది. మంగళవారం స్థానిక రామలక్ష్మణ జంక్షన్ ఆవరణలో కార్మిక, కర్షక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు బ్లాక్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.ఐ.టి.యు.సి. జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖ రావు మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రైతాంగంపై కారుతో తొక్కించి, క్రూరంగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా కొడుకు ఆశిష్ మిశ్రా నలుగురు రైతులను పొట్టన పెట్టుకున్నాడని ఆరోపించారు. ఈ సంఘటన జరిగి రెండేళ్ళు అయిన బిజెపి ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలం అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఆదాయం రెట్టింపుచేస్తామని 2014 ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన మోడీ వ్యవసాయ రంగం ఆధానీ, అంబానీ చేతుల్లోకి పెట్టేందుకు మూడు నల్ల చట్టాలు అమల్లోకి తీసుకు వచ్చారని అన్నారు. ఏడాది పాటు ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో రైతాంగం చేసిన పోరాటంలో 750 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది మంది ఉద్యమ కారులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అక్రమ కేసులు బనాయించారన్నారు. మరణించిన కుటుంబాలకు ఆదుకుంటామని, పరిహారం అందిస్తామని, నల్ల చట్టాలు రద్దు చేసి వ్యవసాయ అభివృద్ధికి కృషి చేస్తామని,ఉద్యమకారులపై ఉన్న అక్రమ కేసులు ఎత్తి వేస్తామని మోడీ ప్రభుత్వం హామీ ఇచ్చిన అమలు చేయలేదని అన్నారు. ఆధానీ,అంబానీ సేవల్లో మోడీ ప్రభుత్వం సేవల్లో మునిగితేలుతున్నారని అన్నారు. ప్రభుత్వ ఆస్తులు, సంస్థలు కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అమ్మి మోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు మోసం చేస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక,రైతు, ఉద్యోగుల వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గుడ్ల రామకృష్ణ,చిక్కాల గోవింద రావు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి యడ్ల గోపి, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు దేవుదల వెంకటరావు, నడుపూరు.రెడ్డి నాయుడు, కింజరాపు ఆదినారాయణ, మత్స్యకార్మిక సంఘం నాయకులు నాగుల తవుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి బుధ, శుక్రవారాల్లో జగనన్నకు చెబుదాం : కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ప్రతి శుక్రవారం నిర్దేశించిన మండల ప్రధాన కేంద్రాల్లో జగనన్నకు చెబుదాం(జెకెసి) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ పేర్కొన్నారు. ఈ మేరకు అక్టోబర్ మాసం షెడ్యూలును విడుదల చేశారు. ఈనెల 4న కొత్తూరు, 11న సంతబొమ్మాళి, 18న గార, 25న కవిటి, మండల ప్రధాన కేంద్రాల్లో జెకెసి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. షెడ్యూల్డు మండలాల్లో మండల స్థాయి జెకెసిపై గురించి అన్ని గ్రామాల్లో భారీ ప్రచారం కల్పించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా ఫిర్యాదు లపై తక్షణ పరిష్కారానికై ఈకార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు మంగళవారం జారీ చేసిన ప్రకటనలో కలెక్టర్ వివరించారు. ఇందులో జిల్లా స్థాయి అధికారులతో పాటు మండల స్థాయి అధికారులు భాగస్వామ్యం కానున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను రిజిస్ట్రేషన్ చేయడం, నమోదైన అర్జీలను అదేరోజు జెకెసి పోర్టల్ నందు ఆయా రెవెన్యూ డివిజనల్ అధికారులు నమోదు చేసి పర్యవేక్షించడం, ఆడిట్ మరియు ఫిర్యాదు దారుని స్పందన, ఫిర్యాదుల పునః పరిశీలన, సంతృప్తి స్థాయి పెంచడం వంటి వాటిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్.పి, సంయుక్త కలెక్టర్, ఆర్.డి.ఒ,జెడ్పి సిఈఒ, వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య, ఉద్యాన వన శాఖాధిపతులు, డి.ఆర్.డి.ఏ,గృహ నిర్మాణం, డ్వామా, ఐసిడిఎస్ పథక సంచాలకులు, డిఇఒ, డిపిఒ, డిఎస్ఒ, వంశధార ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్.డబ్ల్యు.ఎస్ పర్యవేక్షక ఇంజనీర్లు, సిపిఒ,బిసి సంక్షేమం, జిల్లా సహకార అధికారి, ఏ.పి.డబ్ల్యు.ఆర్.ఎస్ జిల్లా సమన్వయాధికారి, ఎల్.డి.ఎం, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, దేవాదాయ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో పాటు మండలస్థాయి అధికారులందరూ పాల్గొన నున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన అధికారు లందరూ తమ రికార్డులతో సిద్ధం కావాలని హితవు పలికారు.

జాలర్లకు ఉపాధి చూపేందుకే ఫిష్ ఆంధ్ర : మంత్రి ధర్మాన ప్రసాదరావు

విశాలాంధ్ర-అరసవల్లి: జాలర్లకు ఉపాధి చూపేందుకే ఫిష్ ఆంధ్రా స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నామని రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాద రావు అన్నారు. పొన్నాడలో ఫిష్ ఆంధ్రా స్టాల్ ను ప్రారంభించారు. మొత్తం ఐదు స్టాళ్లను ఇక్కడ ఏర్పాటు చేశారు. ఒక్కో ఔట్ లెట్ కు మూడున్నర లక్షల రూపాయలు కేటాయించారు. ఇక్కడ పనిచేసేందుకు అంతా మహిళలనే ఎంపిక చేశారు. ఇప్పటికే గుజరాతీపేటకు ఆనుకుని పాలిటెక్నిక్ కళాశాల వద్ద 19 ఔట్ లెట్లను ప్రారంభించారు. అలానే చేప పిల్లల రవాణాకు 13.39 లక్షల రూపాయలు వెచ్చించి వాహనం కొనుగోలు చేశారు. దీనిని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మాన మాట్లాడుతూ.. "వైఎస్సార్ కాంగ్రెస్ హయాంలో నడుస్తున్న సర్కారు పెద్ద ఎత్తున మత్స్యకారులను ప్రోత్సహిస్తోంది. మంచి చేపలను పౌరులకు అందించాలి అనే సంకల్పంతో ఫిష్ ఆంధ్రాకు రూపకల్పన చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున కింది స్థాయిలో ఉండే వర్గాలకు పెద్దఎత్తున సహాయం అందిస్తున్నాం. వేటకు వెళ్ళి చనిపోయిన వారికి 10 లక్షల రూపాయలను పరిహారం కింద అందిస్తున్నామని, అర్హులయిన వారికి డీజిల్ సబ్సిడీ అందిస్తున్నామని, అంతేకాకుండా ఇల్లు లేని వారికి ఇళ్లు కట్టించి ఇస్తున్నామన్నారు. మంచినీళ్ళ పేట వద్ద ఫిష్ లాండింగ్ సెంటర్ ఏర్పాటు చేశాం. ఎచ్చెర్ల నియోజకవర్గం బుడగుట్ల పాలెం ఫిషింగ్ హార్బర్ పనులు జరుగుతున్నాయని, ఈ పనులు పూర్తయితే ఉపాధి నిమిత్తం మన జిల్లా వాసులు గుజరాత్ కు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. గడిచిన కాలంలో మత్స్యకారులను ప్రభుత్వాలు హీనంగా చూశాయని, శాంతియుతంగా నిరసన తెలిపితే టెంట్లను తగల బెట్టించాయని, చంద్ర బాబును కలిస్తే మత్స్యాకారులను ఉద్దేశించి తోక కత్తిరిస్తా అన్నారని గుర్తు చేశారు. ఎన్టీఆర్ ను హింసించిన చంద్రబాబు ను ఎవ్వరూ నమ్మరని మంత్రి ప్రసాదరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావురావు, డిసిఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణ మూర్తి, జడ్పీటిసి రూప్పా దివ్య, ఫిషరీస్ జేడీ శ్రీనివాస్ రావు, ఎఫ్డిఓ గంగాధర్, పొన్నాడ రిషి, శ్రీనివాస్ పట్నాయక్, గంగు నరేంద్ర, సురాడ సూర్యం, గురుమూర్తి, పోలీసు, శ్రీ రామ్, గనగల్ల రాములు తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులు బర్రీ తోటమ్మ, పేర్ల కామేశ్వరి, చీకటి గురమ్మ, చీకటి సేతమ్మ, కొమర గురుమూర్తి

పేదల ఆరోగ్యానికి రక్ష జగనన్న సురక్ష పథకం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : పేదప్రజల ఆరోగ్యానికి జగనన్న సురక్ష పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని, టెక్కలి నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్ దువ్వాడ వాణి అన్నారు. సంతబొమ్మాళి మండలం, భావనపాడు పంచాయతీలో మంగళవారం సర్పంచ్ బుడ్డ మోహన్ రెడ్డి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఐదు అంచెల్లో జరిగే ఈ కుటుంబ వైద్య కార్యక్రమం ద్వారా దీర్ఘకాలిక రోగులు, గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులు, పిల్లలు, యువతకు తగిన వైద్యం అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరి ప్రజల ఆరోగ్య అవసరాలను గుర్తించి వాటిని కచ్చితంగా పరిష్కరించేలా జగనన్న ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సలహాదారు సంపతిరావు రాఘవరావు దొర, వైకాపా పార్టీ యువ నాయుకురాలు డాక్టర్ హైందవి మోహన్, ఎంపీటీసీ బుడ్డ రాజ్యలక్ష్మి, మండల వైకాపా పార్టీ అధ్యక్షుడు జీరు బాబూరావు, నౌపడ సర్పంచ్ పిలక బృంద రవికుమార్, మాజీ సర్పంచ్ పీరుపల్లి రాజశేఖర్, తహశీల్దార్ కె చలమయ్య, ఎంపిడిఓ సి హెచ్ ప్రేమలీల, పంచాయతీ కార్యదర్శి రాజు, సచివాలయం సిబ్బంది, వైద్య సిబ్బంది జనార్ధన్, వాలంటీర్లు పాల్గొన్నారు.

జలుమూరు: జగనన్న ప్రజా ఆరోగ్య సంక్షేమానికై ప్రతి ఇంటింటికి వైద్య సేవలు అందించే బృహత్తరమైన కార్యక్రమమే... జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమని దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం జలుమూరు మండలం అందవరం గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఇంటిని జల్లెడపట్టి ప్రజల ఆరోగ్య సమస్యలను ఆరోగ్య సిబ్బంది తెలుసుకుని తదుపరి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు ద్వారా వైద్యం, పరీక్షలు, మందులు ఇప్పించే మంచి కార్యక్రమమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జలుమూరు మండలం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కలమట గృహ నిర్బంధం

విశాలాంధ్ర-కొత్తూరు : తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు.అరెస్ట్ పై సాగుతున్న నిరసనల పర్వంలో బాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలో తలపెట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొనడానికి బయలుదేరుతున్న నేపథ్యంలో పాతపట్నం టీడీపీ ఇంఛార్జి,మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణను ముందస్తుగా కొత్తూరు పోలీసులు అరెస్ట్ చేశారు. నిర్బంధాలతో ఎలాంటి ఉద్యమాలను ప్రభుత్వం ఆపలేదని కలమట అన్నారు.

కళ్యాణ్ అనురాగ నిలయంకు నిత్యవసర వస్తువులు వితరణ

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి, శ్రీకాకుళం జిల్లా శాఖ ఆధ్వర్యం లో నడపబడుతున్న శాంతా కల్యాణ్ అనురాగ నిలయం (బాలల రక్షణ కేంద్రం) మరియు సి.వి.నాగజ్యోతి ఆనంద నిలయం (వృద్ధాశ్రమం) లో వున్న బాల, బాలికలు, వృద్ధులకు ఎలియన్స్ మిత్ర క్లబ్ వారు పిల్లలకు, వృద్ధులకు బకెట్లు, మగ్గులు, పంచెలు, తువ్వాలు, తదితర నిత్యావసర వస్తువులను అందజేశారు. రెడ్ క్రాస్ ఛైర్మన్ పి.జగన్ మోహన్ రావుతోపాటు కమిటీ సభ్యులు దాతలకు అభినందించారు. ఈ కార్యక్రమంలో చార్టర్డ్ అక్కౌంటెంట్ వి.ఎం.రావు, రిటైర్డ్ వాణిజ్య పన్నుల అధికారి సూర్య ప్రకాశరావు, క్లబ్ సభ్యులు, ఆశ్రమం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి విద్యావిహార్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-పలాస : ఈస్ట్ కోస్ట్ రైల్వే ఉమెన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్, ఖుర్దా రోడ్ లో గత నెల17 న వ్యాస రచన పోటీలను పలాస, ఖుర్దా, కటక్, బద్రక్, అంగుల్ సెంట్రల్ లలో డివిజన్ స్థాయిలో రెండు అంశాలపై నిర్వహించారు. గాంధీ జయంతి సందర్భంగా వాటి ఫలితాలను విడుదల చేయగా రామకృష్ణ పురం సత్య సాయి విద్య విహార్ లో చదువుతున్న రఘుపాత్రుని సాయి కార్తీక్, రఘుపాత్రుని సాయి లిఖిత తమ ప్రతిభ చాటుకుంటున్నారు. 10వ తరగతి చదువుతున్న రఘుపాత్రుని సాయి కార్తీక్, చంద్రయాన్-3 అను అంశం పైన, 6వ తరగతి చదువుతున్న రఘుపాత్రుని సాయి లిఖిత, ఔట్ డోర్ గేమ్స్ అను అంశము పై ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. విద్యార్థులకు ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు, ప్రిన్సిపాల్ ప్రీతీచౌదరి, ఉపాధ్యాయులు అభినందించారు.

క్లెయిమ్స్ పరిష్కారానికి సిద్ధంగా ఉండాలి : కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం.. నూతన ఓటర్ల జాబితా కూర్పులో భాగంగా ఫారం 6,7,8 క్రింద వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ ఆదేశించారు. నోటీసులు జారీ చేసే ప్రక్రియ, వెబ్సైట్ అందుబాటులోకి రాగానే పూర్తి కావాలని సూచించారు. అప్పటివరకు పూర్తి సన్నదతో ఉండాలని సూచించారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టరు, జేసీ ఎం.నవీన్, డి.ఆర్.ఓ ఎం . గణపతి రావు ఈ సమావేశానికి హాజరైనారు. బుధవారం నుండి ఈవిఎం ల వెరిఫికేషన్ చేపట్టి 14 లోగా పూర్తి చేస్తామని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులతో మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితా కార్యక్రమంలో రాజకీయ పార్టీలు సమర్పించిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలు, అనోమలిస్, చనిపోయిన, డూప్లికేట్, బదిలీ చేయబడిన, నకిలీ ఓటర్ల జాబితాల వెరిఫికేషన్, ఎపిక్ కార్డ్ జనరేషన్, తదితర ఆన్లైన్ లో పెండింగ్ ఉన్న అంశాలను వెంటనే డిస్పోజ్ చేయాలని అన్నారు. నియోజకవర్గం స్థాయి లో ప్రతి వారం రాజకీయ ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి జరుగుతున్న కార్యక్రమాలను వివరించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పరిషత్ సీఈఓ ఆర్ వెంకట్రామన్, ఉప కలెక్టర్లు మురళి కృష్ణ, జయదేవి, సుమ బాల, ఆర్డీవో బి.శాంతి తదితరులు హాజరయ్యారు.

పేదలకు వరం... జగనన్న సురక్ష : ఎంపీపీ ఉమామల్లేశ్వరరావు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష పథకం పేదలకు వరమని స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోగల వాంగ్రాడ గ్రామ సచివాలయ అవరణలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈసందర్భంగా అయన మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవన విధానంవల్ల ప్రజల్లో పలు రకాల రుగ్మతలు తలెత్తుఉన్నాయన్నారు. అందుకు తగినట్లుగానే వైద్యం పేదలకు అందని ద్రాక్షలా మారిందని దీనిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి ప్రజలవద్దకే వైద్యం తీసుకు వచ్చారని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా తిలారు ప్రాథమిక వైద్య కేంద్రం వైద్యరాలు డాక్టర్లు డి.నీరజ, మనీష, ప్రీతి, జోత్న, సురేష్, నితీష్‌కుమార్‌లు 291 మంది పలు రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె. ఫణీంద్రకుమార్, డిప్యూటీ తహసీల్దార్ ఆర్. మధు, ఈవోపీఆర్డీ బొడ్డేపల్లి రామారావు, రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, నాయకుడు పేడాడ వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సారదులకు జీతాల్లో కోతలా...

పంచాయతీ కార్యదర్శిపై ఎంపీడీవోకు పిర్యాదు చేసిన గ్రామవాలంటీర్లు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ప్రజలకు, ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డికి మధ్య సారదులు గ్రామవాలంటీర్లు అనినని నాయకులు, అధికారులకు పదేపదే చెబుతున్నా కోటబొమ్మాళి మేజరు పంచాయతీలో మాత్రం వాలంటీర్లు జీతాల్లో పంచాయతీ కార్యదర్శి కోతలు పెట్టారని పంచాయతీకి చెందిన 18 మంది గ్రామ వాలంటీర్లు మంగళవారం స్థానిక ఎంపీడీవో కె. ఫణీంద్రకుమార్‌కు పిర్యాదు చేశారు. ముఖ్యమంత్రి వాలంటీర్లను నియమిస్తూ ప్రతీ వాలంటీర్‌కు నెలకు రూ. 5వేలు గౌరవవేతనం అందిస్తానని చెప్పి అందిస్తున్నారని, తాము సుమారు నాలుగేళ్ళుగా పంచాయతీలో గ్రామ వలంటీర్లుగా పనిచేస్తూ నాయకులు, అధికారులు చెప్పిన పనులు చేస్తూ ప్రజలకు అన్ని రకాల సేవలు అందిస్తున్నామని, ఇప్పటి వరకు పంచాయతీకి నలుగురు కార్యదర్శులు దగ్గర పనిచేశామని వారంతా మాతో స్నేహభావంగా ఉండి ముఖ్యమంత్రి అందించిన గౌరవ వేతనంలో ఎలాంటి కోతలు లేకుండా అందించేవారని, ప్రస్తుత కార్యదర్శి మా 18 మంది వాలంటీర్లు చెప్పినప్పుడు రావటం లేదని ఈ రూ. 5వేలు గౌరవ వేతనంలో ఒకరికి రూ. 1700, మరోకరికి రూ. 2వేలు ఇలా ఒకొక్కరికి ఒకోలాగా గౌరవ వేతనం అందిచారని పిర్యాదులో పేర్కొన్నారు. తాము సరిగా పని చేయకుంటే మమ్మల్ని విధులనుంచి తొలగించాలి కానీ ప్రజలకు సేవలు అందించిన మమ్మల్ని ఇలా అవమానం చేయకూడదని వారు పిర్యాదులో పేర్కొన్నారు. అంతకు ముందు ఈ 18 మంది వాలంటీర్లు మేజరు పంచాయతీ సచివాలయాలు ముందు కార్యదర్శి తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వాలంటీర్లు చిగురువలస వెంకటేష్, గంధాపు ప్రసాద్,జలుమూరు మాధవయ్య, కోన మల్లమ్మ, ఎం. కిషోర్, దేవాది గణేష్, కల్లి నాగరాజు, తవిటి రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభకు మండల శాఖల అధికారులు హాజరుకావాలి

విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక మేజర్ పంచాయితీ కార్యాలయంలో జరిగే గ్రామ సభలకు పలు శాఖలకు చెందిన మండల శాఖల ద్వితీయ శ్రేణి అధికారులు హాజరుకావాలని పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు, వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు అన్నారు. మంగళవారం గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో వున్న గాంధీ మండపంపై గ్రామసభ నిర్వహించారు. ఈ సంధర్భంగా సర్పంచ్, వైస్ సర్పంచ్, బురల్లి శంకరరావు, సాసుపల్లి కృష్ణబాబు మాట్లాడుతూ గ్రామసభకు సంబంధిత శాఖల అధికారులు హాజరుకాకపోవటంతో సభకు వచ్చే ప్రజల సమస్యలు పరిష్కారానికి నోచుకోవటం లేదని తెలిపారు. అలాగే ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించి ట్రాన్స్‌పోర్ట్ ఆపరేటర్లు ప్రతీ వీధిలో రెండు, మూడు స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే చిన్నారులకు, గర్భిణీ, బాలింతలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని నిబంధనలకు అనుగుణంగా పంపిణీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుడా ఛైర్మన్ ప్రతినిధి, కెసిహెచ్‌బి.గుప్తా, ఈవోఆర్‌డి, జి.రామకృష్ణ, పంచాయితీ ఈవో, సింహాద్రి, పంచాయితీ వార్డ్ మెంబర్లు, ఎంపిటిసిలు, సచివాలయం సిబ్బంది, ఏఎన్ఎమ్‌లు, రేషన్ డీలర్లు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ వలంటీర్లు, ఆశా వర్కర్లు, పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలి

విశాలాంధ్ర-కవిటి: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనుల భవిష్యత్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఈవోపిఆర్డి శివాజీ పాణిగ్రహి కోరారు. ఈ మేరకు మంగళవారం మండలం లోని లండారి పుట్టుగ గ్రామ పంచాయితీలో స్థానిక సర్పంచ్ మురపాల కుమారి అధ్యక్షతన ఉపాధి హామీ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్డి శివాజీ పాణిగ్రహి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో 2024-25 సంవత్సరానికి ఉపాధి హామీ పనులు గుర్తించాలని కోరారు.ప్రతి వేతనం దారునికి వంద రోజులు పని కల్పించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మన్మధ రావు,ఎన్ఆర్ఈజీఎస్ ఈసి నీలాంబర్,టెక్నికల్ అసిస్టెంట్ శ్యామ్ సుందర్,క్షేత్ర సహాయకులు, ఉపాధి హామీ వేతనం దారులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చర్చిలో ఘర్షణ : ఆలయానికి తాళాలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: నగరం చిన్నబజార్‌లో గల తెలుగు బాప్టిస్ట్ దేవాలయంలో సంఘ ఆరాధనలకు ఆటంకం కలిగిస్తూ కొందరు దౌర్జన్యంగా ప్రవర్తించారని ఆ సంఘ విశ్వాసులు ఆరోపించారు. ఆదివారం తెలుగు బాప్టిస్ట్ ఆలయంలో స్వల్ప ఘర్షణ చోటు చేసుకుంది. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ చర్చికి సంబంధించిన ఆర్థిక లావాదేవీల విషయంలో గత కొన్నినెలలుగా విభేదాలు తలెత్తడంతోపాటు, గత 22 సంవత్సరాలుగా ఒకే కార్యవర్గం సంఘ పాలకులుగా కొనసాగుతున్నారని, సంఘానికి కానుకల రూపేణా విశ్వాసులు ఇచ్చిన సొమ్ము (డబ్బు) సంఘ ము యొక్క బ్యాంకు ఖాతాలో వెయ్యకుండా ఒక వర్గానికి చెందిన వారు అనధికారికంగా తమ స్వంత బ్యాంకు ఖాతాలో జమ చేసుకొని సంఘ నిధులు కోట్లలో దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. ఈ విషయమై సంఘస్తులు ప్రశ్నించగా, సంఘం యొక్క ప్రశ్నలకు సందేహాలకు సమాధానం ఇవ్వకుండా భౌతికదాడులకు దిగుతున్నారని, ఆర్థిక వ్యవహారాలతో ఎలాంటి సంబంధం సంఘ కాపరి ని తొలగించి సంఘంలో అలజడి సృష్టించి ఇబ్బంది కలిగిస్తూ సంఘాన్ని తప్పు ద్రోవ పట్టిస్తూ సంఘాన్ని రెండు వర్గాలుగా చీల్చివేసి తమ ఆధిపత్యాన్ని కొనసాగించుకోవడానికి ప్రయత్నిస్తు న్నారన్నారని వారు ఆరోపించారు. ఆ ప్రయత్నంలో భాగంగానే ఆదివారం సంఘ ఆరాధనలకు ఆటంకాన్ని కలిగించటానికి వేరే ప్రాంతాల నుంచి మనుషులను రప్పించి సంఘంలో దొమ్మిగా కొట్లాటలు జరిగేటట్లు పరిస్థితులు కల్పించినట్లు ఆ సంఘ విశ్వాసులు బాహాటంగా ఆరోపిస్తున్నారు. పోలీసు వారు కూడా కోట్ల రూపాయల గోల్మాల్ కి కారణమైన వర్గానికి కొమ్ముకాస్తూ సంఘ విశ్వాసుల మాటలు పట్టించుకోకుండా ఒక వర్గానికే వత్తాసు పలుతున్నారన్నారు. ప్రతిష్ట కలిగిన, అతి పురాతనమైన తెలుగు బాప్టిస్ట్ ఆలయములో సంఘ విశ్వాసులను ఇబ్బంది కలిగించి సంఘ కాపరి మీద దాడి జరిపించి ప్రార్థనలు జరిగించుకోకుండా చర్చికి తాళాలు వేయడం సరికాదని విశ్వాసులు ఆవేదన చెందుతున్నారు. దీనిపై త్వరగా న్యాయం జరిగేలా పోలీసు పెద్దలు చర్యలు చేపట్టాలని సంఘ విశ్వాసులు కోరుతున్నారు.

పేద ప్రజలకు వైద్య సేవలు అందించేందుకే ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-పలాస: పేద ప్రజలకు వైద్యసేవలు అందించేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. మంగళవారం పలాస మున్సిపాలిటీ పరిధి సూదికొండ ప్రాంతంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ముందుగా ప్రతి ఇంటికి వెళ్లి రోగులపై ఆరా తీయడం జరిగిందని, గుర్తించిన రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం రోగులకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ మీసాల సురేష్‌బాబు, హాస్పిటల్ కమిటీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, మున్సిపల్ కమిషనర్ నాగేంద్రకుమార్, క్యాంప్ ఇన్‌చార్జీ మున్సిపల్ డి.ఈ నవీన్, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కాశీబుగ్గ : మండలం బొడ్డపాడు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. శిబిరంలో 330 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి టి.సునీల్‌కుమార్, డాక్టర్ పిబిఆర్ఎల్ దేవి, నెప్రాలజిస్టు కె.విద్యాసాగర్, గైనకాలజిస్టు డాక్టర్ యు.స్వరాజ్యలక్ష్మీ, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ గంగారం, ఎంపిడివో రమేష్‌నాయుడు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మందస: జగనన్న ఆరోగ్య సురక్ష తో మెరుగైన వైద్యం లభిస్తుందని మందస మండల ఎంపీపీ డొక్కరి దానయ్య తెలిపారు. సోమవారం మందస మండలం తాళ్ల గురంటి సచివాలయం పరిధిలోని చిన్నకోష్ట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రజారోగ్య రంగంలో కీలక పాత్ర పోషిస్తుంద న్నారు. ఇప్పటికే ఫ్యామిలీ డాక్టర్ విధానం అమలుతో నూతన

ఒరవడికి నాంది పలికామన్నారు. సీఎం జగనన్న వైద్య ఆరోగ్య సేవల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా ప్రతి ఇంటిని సర్వే చేసి ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉన్న గుర్తిస్తామన్నారు. ఇంటి వద్దే ఏడు రకాల పరీక్షలు చేసి సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం గ్రామంలో ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి డాక్టర్లతో చికిత్స అందిస్తున్నట్టు తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సర్పంచ్ బసంతి జోగారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైసీపీ జిల్లా కార్య దర్శి దల్లి జానకి రెడ్డి, ఎంపీడీవో వి. తిరుమలరావు, ఈవోపీ ఆర్డీ జయ ప్రకాష్, ఆర్ఎస్ఐ చిన్నారావు, సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు సురేష్ పాణిగ్రాహి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పేదలను ఆదుకోవడమే 'మాన్యాల' ప్రవృత్తి

విశాలాంధ్ర-పలాస: పేద కుటుంబంలో పుట్టి వృత్తి రీత్య మెడికల్ రిప్రజెంటేటివ్‌గా వృత్తిలో ఎదిగి పేదలను ఆదుకోవడమే ప్రవృత్తిగా మార్చుకున్నారు కాశీబుగ్గకు చెందిన మానవతవాది మాన్యాల శ్రీనివాస యాదవ్. ఆయన దృష్టికి పేదలు కష్టపడుతున్నారని సమాచారం వచ్చిన వెంటనే తక్షణమే ఆ ఇంటి ముందు ప్రత్యక్షమై వారికి సహాయ సహకారాలు అందిస్తుంటారు. కరోనా కాలంలో అనేక కుటుంబాలను ఆదుకున్నారు. ఈ నేపథ్యంలో పలాస మండలం పెదంచల గ్రామానికి చెందిన నందిగాం వెంకటరావు అనే వ్యక్తి కిడ్నీ వ్యాధితో ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందని గ్రామం యువకులు, జనసైనికులు ఆయన దృష్టికి తీసుకురావడంతో ఆ కుటుంబానికి మూడు నెలలకు సరిపడే నిత్యవసర సరుకులు అందజేశారు. భవిష్యత్‌లో ఇంకా ఎలాంటి సహాయ సహకారాలు కావాల్సినా అందిస్తానని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో గ్రాస్తులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష బ్రహత్తర కార్యక్రమం : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విశాలాంధ్ర-హిరమండలం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజారోగ్య సంక్షేమానికి ప్రతీ ఇంటికి వైద్య సేవలు అందించే బృహ త్తరకార్యక్రమమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అని పాతపట్నం నియోజకవర్గశాసన సభ్యురాలు రెడ్డి శాంతి అన్నారు. మంగళవారం మండలంలోని గులుమూరు పంచాయతీ గులు మూరు సచివాలయం అవరణంలో జగనన్న వైద్య ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి వైద్య శిబిరం ను అంగన్వాడీ స్టాల్స్ ను ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాంతి అక్కడ రోగులు తో మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని విద్యా వైద్యం మొదటి ప్రాధాన్యత గా జగనన్న ప్రభుత్వం ప్రజలమన్ననలు పొందుతుందని తెలియ జేశారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ చేపడుతూ ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ సాధనే మన జగనన్న ప్రభుత్వ సంకల్పమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ ఇంటిని జల్లెడ పట్టి ప్రజల ఆరోగ్య సమస్యలను ఆరోగ్య సిబ్బంది తెలుసుకొని తదుపరి జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరాలు ద్వారా వైద్యం, వైద్య పరీక్షలు, ఉచిత మందులు ఇప్పించే మంచి కార్యక్రమమే జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమమని మళ్ళీ మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి ని సీఎం ను చేద్దాం.. జై రెడ్డి శాంతి.. జై జై రెడ్డి శాంతి నాయకత్వం వర్ధిల్లాలి అని వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు నినాదాలు చేశారు. ఎమ్మెల్యే వెంట అధ్యక్షులు మీసాల వెంకట్ రామకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు అందవరం వెంకట్ సురేష్, ఎంపీటీసీ బెవర గంగాధర్, బి సాయి మోహన్, సర్పంచ్ సుంకరి కోటేశ్వరరావు, ఉప సర్పంచ్ కలమట శ్రీదేవి, సర్పంచ్ లు ఎం చిన్నయ్య, వంజరాపు చిరంజీవి, వారణాసి సింహాచలం,, కె పాల్గుణ రావు, పాండ్రంకి మోహన్ రావు, అల్లు శంకర్ అల్లు కృష్ణారావు, వి బాలరాజు, లకలపు రమణారావు, పొట్నూరు సింహ చలం గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, గృహ శారదులు, సచివాలయం కన్వీనర్ లు తదితర వైస్సార్సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు. తహసీల్దార్ బి మురళి మోహన్, ఈఓ ఆపిర్డి ఎస్ వెంకటేశ్వరరావు, వైద్యులు డాక్టర్.చల్లా మౌనిక, డాక్టర్ పరూక్ హుస్సేన్, జేమ్స్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

భావనపాడులో తిలక్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం భావనపాడు పంచాయతీలో, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ తిలక్‌కు, పంచాయతీ సర్పంచ్ బుడ్డా మోహన్ రెడ్డి, ఎంపీటీసీ బుడ్డా రాజ్యలక్ష్మి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైకాపా నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

అరసవిల్లి ధర్మ ప్రచార వారోత్సవం

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: ఈనెల 4వ తేదీ నుంచి 10వ తేదీ వరకు అరసవిల్లి శ్రీసూర్యనారాయణ స్వామి దేవస్థానం ధర్మ ప్రచార వారోత్సవాలకు రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావును సంబంధిత నిర్వాహకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావును ఆలయ ఈఓ హరి సూర్య ప్రకాశ్, పాలకమండలి సభ్యులు క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ప్రచార వారోత్సవాల నిర్వహణకు సంబంధించి మంత్రి ధర్మాన పలు సూచనలు చేశారు. ఆలయం తరపున ప్రతినిధులు మంత్రి ధర్మానకు ఆత్మీయ సత్కారం అందించారు. మండవిల్లి రవి, లుకలాపు గోవిందరావు, దుక్క గన్నిరాజు, జలగడుగుల శ్రీనివాస్, మైలపల్లి లక్ష్మి, ద్వారపు అనురాధ, జోగి మల్లేమ్మ, నేమలిపురి కోటేశ్వర చౌదరి, కొంచాడ సోమేశ్వరరావు, వభ లోకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మామిడిపల్లిలో జిల్లాస్థాయి ఓపెన్ క్విజ్ పోటీలు

విశాలాంధ్ర-సోంపేట : మండలం మామిడిపల్లి గ్రామంలో మహాత్మా యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో సంఘం గౌరవ అధ్యక్షులు బొడ్డు సింహాచలం అధ్యక్షతన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన జిల్లాస్థాయి ఓపెన్ క్విజ్ పోటీలకు యూత్‌కి ఇన్స్పిరేషన్‌గా ఉంటుందని ముఖ్యఅతిథిగా ఎక్సైజ్ కస్టమ్ అధికారిగా ఎంపికైన నారాయణపురం యువకుడు మల్లేన జీవన్‌కుమార్‌ను ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ కష్టించి మనస్ఫూర్తిగా చదివే చదువుని ఎంజాయ్ చేస్తూ చదివితే ఖచ్చితంగా మనం ఉన్నతంగా ఎదుగుతామని సందేశం ఇవ్వడం జరిగింది. క్విజ్ పోటీల్లో విజేతలుగా ప్రథమ, ద్వితీయ బహుమతులు కవిటి మండలం, తృతీయ బహుమతి పూండి కైవసం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోణంకి అనంతరావు, గొర్లె కామరాజు, సంఘ వ్యవస్థాపకులు, గ్రామ సర్పంచ్ పాతిన శేషగిరి, ఎంపీటీసీ దున్న మాధవరావు, సంఘం సభ్యులు పాతిన నాని, కర్రి షన్ముఖరావు, లక్కోజి మేఘనాథం, గొరకల జయరాం, పాతిన కృష్ణారావు, గేదెల దొరబాబు, తిమ్మల ఢిల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓ గిరిజన... నీకు రాజ్యాంగ రక్షణ ఎక్కడ..

విశాలాంధ్ర-పాతపట్నం : మండల కేంద్రంలో గల పాతపట్నం ఆదివాసి భవనములో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో ఆదివాసీ గిరిజన చైతన్య వేదిక మండల అధ్యక్షులు జన్ని సంజీవ్, గిరిజన ఐక్య వేదిక మండల అధ్యక్షులు బరండి గోపాలరావు, జిల్లా ఏజేఏసీ, ఆదివాసీ సంక్షేమ పరిషత్ వారి ఆధ్వర్యంలో మంగళవారం అన్ని ఆదివాసీ సంఘాల నాయకులు, వివిధ శాఖల ఉద్యోగులు, ఆదివాసీ రాజకీయ నాయకులు, సమావేశం జరిపి, అసెంబ్లీలో బోయ, వాల్మీకి తీర్మానం పై అభిప్రాయాలు వ్యక్తం చేయటకు ఈరోజు పాతపట్నం గిరిజన భవన్ లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో ఉన్న అన్ని జిల్లా, మండల ఆదివాసీ సంఘాల నాయకులు, ఆదివాసీ మేదావులు, రాజకీయ ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సమాజాన్ని ప్రభావితం చేసే అంశాలు ఏ రాజకీయ పార్టీలు తీసుకున్న దానిని వెనకకి తీసుకోవాలని, అలాగే జీవో నెంబర్ 469 వెంటనే రద్దు చేయాలని కోరారు. నేటి వైసిపి ప్రభుత్వానికి రెండు సార్లు నీ వెంట ఆదివాసులు ఉంటే, ఇదేనా మీరు ఆదివాసీలకు ఇచ్చే ప్రాదాన్యత అని సంఘాల నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ అత్యవసర సమావేశంలో శ్రీకాకుళం ఆదివాసీజేఏసీ, ఆదివాసీ వికాస్ పరిషత్, ఏఐఏఈఎఫ్,ఆదివాసీ గిరిజన చైతన్య వేదిక, డి ఎల్ డి ఓ,ఆదివాసీ సంక్షేమ పరిషత్, గిరిజన ఐక్య వేదిక, గిరిజన సంక్షేమ సంఘం,ఆదివాసీ సేన, ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్, ఆదివాసీ సర్పంచులు జిల్లా స్థాయి ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ఎంపిపిలు, వైస్ఎంపిపిలు, వివిధ శాఖల ఉద్యోగులు, గిరిజనలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యం పట్ల అత్యంత శ్రద్ధ జగనన్న లక్ష్యం



విశాలాంధ్ర-పాతపట్నం : ప్రజా ఆరోగ్యం పట్ల అత్యంత శ్రద్ధ జగనన్న లక్ష్యం మని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండల బూరగాం, సీతారాం పల్లి, బోరుభద్ర గ్రామ సచివాలయం పరిదిలో జగనన్న ఆరోగ్య సురక్ష మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ అత్యంత ఖరీదైన వైద్యం, వైద్య పరీక్షలు ఇంటి వద్దకే అందించే విధానం అద్భుతం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, మండల సచివాలయ కన్వీనర్ ఏనుగుతల సూర్యం, వైసీపీ విభాగా ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గురాడి అప్పన్న, వీవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మంచు చంద్రయ్య,సర్పంచ్ ప్రతినిధి లు సవిరిగాన శ్రీనివాసరావు, ధర్మాన కుమార్ రెడ్డి, ఎంపీటీసీ అప్పో, ప్రహ్లాద పొలై, ఏం తాతయ్య మాస్టర్,తాసిల్దార్ రవికుమార్, వైద్యులు డాక్టర్ సదాశివ, ఎంపీడీవో జయంతి ప్రసాద్ ల తో పాటు సచివాలయం సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

విశాలాంధ్ర-పలాస :విద్యార్థులను క్రమశిక్షణతో లక్ష్య సాధన దిశగా నడిపించే బాధ్యత ఉపాధ్యాయునిదేనని పలువురు వక్తలు పేర్కొన్నారు. సోంపేట మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న దాసరి దివాకర్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధానం చేసిన సందర్భంగా ఆయనకు కాశీబుగ్గ డెంకివీధి శ్రీసిద్ధి వినాయక యువజన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు కె.రాజేంద్ర మాట్లాడుతూ విద్యార్థులకు సన్మార్గంలో విద్యను బోధించడంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకమన్నారు. వారిని సన్మానించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ప్రతినిధి రవి, టీడీపీ రాష్ట్ర బి.సి సెల్ ఉపాధ్యక్షులు లొడగల కామేష్‌యాదవ్, మెట్ట కామేశ్వరరావు, తమ్మినేని తాతయ్య, ఎన్.భగీరథి, బమ్మిడి పోలినాయుడు, నవీన్, గ్రంధం కామేష్ కుమార్, చిన్ని, గిరిలతో పాటు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఇంటివద్దకే వైద్య సేవలు

ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విశాలాంధ్ర-మెళియాపుట్టి : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటివద్దే వైద్యసేవలు అందించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బృహత్తర పథకాన్ని మనకు అందించారని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని కొసమాల గ్రామంలో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనారోగ్యం, వివిధ రకరకాల వ్యాధులతో బాధపడుతున్న వారి ఇంటివద్దకు వైద్యాధికారులు, సిబ్బంది స్వయంగా వెళ్ళి అవసరమైన పరీక్షలను చేసి వ్యాధిని గుర్తించి వైద్యసేవలు అందిస్తారన్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, ప్రజలు తదితరులున్నారు.

దుర్గాభవాని సన్నిదానం నిర్మాణంకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం బోరుబద్రలో నిర్మాణం అవుతున్న శ్రీశ్రీశ్రీ దుర్గాభవాని సన్నిధానంకు, బోరుభద్ర గ్రామానికి చెందిన సంధిపేట. అప్పలరామాయ్య దంపతులు 5016 రూపాయలు, మలగాం గ్రామానికి చెందిన ఇప్పిలి. కామేశ్వరరావు 5000 రూపాయలు నగదును, సన్నిధానం కమిటీకి చెందిన, కోప్పల. రవి గురుభవానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో భవానీ భక్తులు, సచివాలయం జె ఎల్ ఎం శంకర్, దుర్యోధన, రామారావు, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

13 జిల్లాల్లో చంద్రబాబుపై అవగాహన కల్పిస్తాం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా అన్ని ప్రాంతాలు ప్రచారం చేస్తూ 13 జిల్లాలో సైకిల్ యాత్ర నిర్వహించి చంద్రబాబుపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని రణస్థలం మండలం నార్వకు చెందిన ఎన్.రామక్రిష్ణ, ఎస్.గణేష్, శిల్లా రామమూర్తి, ఎన్.సుందరరావు, ఎన్.ఆదినారాయణలు అన్నారు. సోమవారం రణస్థలంలో సైకిల్‌పై బయలుదేరి జాతీయరహదారిలో సిబిఎన్ ఆర్మీ ప్రచార యాత్ర పేరుతో మంగళవారం కోటబొమ్మాళి టీడీపీ పార్టీ కార్యాలయానికి చేరుకొన్నారు. వీరు కొంత సమయం కోటబొమ్మాళిలో జరుగుతున్న నిరసన శిబిరంలో పాల్గొని నిరసన తెలిపారు. ఎన్ని రోజులైన 13 జిల్లాలు సైకిల్ పై తిరిగి యాత్ర నిర్వహించి ఇళ్ళకు చేరుకుంటామని వారు స్పష్టంచేశారు. వీరికి దేశం మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ శిభిరానిఇ సాధారణంగా అహ్వానించారు.

న్యాయం జైల్లో ఉంది.... అన్యాయం పాలన సాగిస్తుంది

- రిలే నిరహార దీక్షలో నాయీబ్రహ్మణులు మంగళ వాహిద్యాలు వినిపించి నిరసన

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో న్యాయం జైల్లో ఉందని, అన్యాయం పాలన సాగిస్తుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తలు, నాయీబ్రహ్మణ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యాక్షులు కుప్పిలి వెంకటరావు, నౌగాపు నాగరాజులు అన్నారు. మంగళవారం కోటబొమ్మాళి తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదుట మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరహార దీక్షలో టెక్కలి నియోజకవర్గ నాయీబ్రహ్మణ సంఘ నాయకులు, శ్రీకాకుళం నుంచి నాయీబ్రహ్మణులు ఎస్. కొండలరావు, జమ్ము రవికుమార్, గొరెంట్ల శ్రీను తదితరులు పాల్గొని మంగళవాహిద్యాలు మ్రోగించి చంద్రబాబుకు మద్దతిగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు

సంఘనేతలు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్దికోసం నిరంతరం పాటుపడిన నిప్పులాంటి నాయకుడు, టీడీపీ అదినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయదును అక్రమంగా అరెస్టు చేసి జైల్లో నిర్భందించడం నిప్పుకు చెదపెట్టడమే అవుతుందే తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదన్న అభిప్రాయం సంఘనేతలు వ్యక్తం చేశారు. చంద్రబాబుకు వస్తున్న ప్రజాభిమానం, ఆదరణ తట్టుకోలేక వైసీపీ ప్రభుత్వం ఆకారణంగా అయన్ను నైపుణ్యాభివృద్ధి సంస్థలో తప్పుడు కేసు నమోదు చేసి జైలు పాలు చేసిందన్నారు. రాజకీయ దురుద్దేశంతో జగన్ మరలా ఇన్నర్ రింగ్‌రోడ్డు, ఫైబర్‌నెట్‌లో అవినీతి జరిగిందని కుట్రలకు తెరరేపుతున్నాడన్నారు. అనంతరం పలువురు టీడీపీ నాయకులకు నాయీబ్రహ్మణులు శిరోమండనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు బోయిన గోవిందరాజులు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, వెలమల విజయలక్ష్మి, తర్ర రామక్రిష్ణ, బగాది శేషు, పినకాన అజయ్‌కుమార్, జీరు భీమారావు, హనుమంతు రామక్రిష్ణ, టీడీపీ నాయకులు గొందు లక్ష్మణరావు, మెండ అప్పారావు, కూన జనార్థన్, మట్ట సుందరమ్మ, టెక్కలి మండల మహిళ అధ్యక్షురాలు మెండ ధమయంతి, దేవాది సింహాద్రి, బాడాన రమణమ్మ, కర్రి అప్పారావు, హనుమంతు అప్పలరాజు, బెండి అన్నపూర్ణ, మోడి రామచంద్రరావు, నాయీబ్రహ్మణ సభ్యులు చిగురువలస కనకరాజు, సూర్యనారాయణ, శంకరరావు, మల్లేశ్వరరావు, రామారావు, పట్నాన బాస్కరరావు తదితరులు ఉన్నారు.

జగనన్న ఆరోగ్య శిబిరంను ఎంపీపీ మేనక పర్యవేక్షణ

విశాలాంధ్ర-హిరమండలం : ప్రజారోగ్యానికి మొదటి ప్రాధాన్యతగా సీఎం వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇస్తున్నారని మండలంలోని గులుమూరు సచివాలయ అవరణంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను ఎంపీపీ తూలుగు మేనక,, మండల ప్రత్యేక ఆహ్వానితులు తూలుగు తిరుపతి రావుమాస్టర్ వారి అనుచరులతో మంగళవారం ఉదయం వైద్య శిబిరం ను పర్యవేక్షించారు. ఈ సందర్బంగా ఎంపీపీ మేనక మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సాధనే మన జగనన్న ప్రభుత్వసంకల్పమని ప్రతీ ఇంటిని జల్లెడ పట్టి ప్రజలు ఆరోగ్య సమస్యలు ను ఆరోగ్య సిబ్బంది ద్వారా తెలుసు కొని సురక్ష కార్యక్రమం ద్వారా ఉచిత వైద్య పరిక్షలు ఉచిత మందులు అందించే మంచి కార్యక్రమం అని ఇంతలా ప్రజా ఆరోగ్యం దృష్టిలో పెట్టుకున్న ముఖ్య మంత్రి మన సీఎం జగన్ మోహన్ రెడ్డే నని మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి ని సీఎం చేద్దాం అని కొనియాడారు, మెరుగైన ఆరోగ్యం ఒక్క రూపాయి ఖర్చు లేకుండా జగనన్న వైద్య సురక్ష అని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు,, ఎంపీపీ వెంట వైస్ ఎంపీపీ సవరవైకుంఠ రావు,సర్పంచ్ సుంకరి కోటేశ్వరరావు, ఎంపీటీసీ తట్ల శంకర్ రావు, సర్పంచ్ ప్రతినిధి మండ దండాసి,ఎంపీటీసీ ప్రతినిధులు కరణం గోవిందా రావు, సవర లక్ష్మణరావు, మాజీ ఎంపీటీసీ చీడి వసంత రావు, గొర్లె మోహన్ రావు, వై తవిటయ్యే, నాగరాజు, గొందర సింహ చలం,... వైద్యులు చల్ల మౌనిక, పరుక్ హుస్సేన్, తహసీల్దార్ బి మురళి మోహన్, ఈఓ పి ఆర్డీ ఎస్ వెంకటేశ్వరావు తదితరులు ఉన్నారు.

బీడు చక్రాల దొంగలు దొరికేనా...!

- రెండు రోజుల్లో ఐదు చోట్ల వరుస దొంగ తనాలు

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆర్ సిసి పైపులు ఫ్యాక్టరీల్లో బీడు చక్రాలు దొంగతనం జరిగే నెల రోజులు పైన కావస్తున్న నేటికీ వారి ఆచూకీ కనిపెట్టలేకపోతున్నారు. ఆగస్టు 18, 20వ తేదీ మధ్యలో రెండు రోజుల్లో ఐదు చోట్ల ఒకే రకమైన దొంగతనాలు జరగటం పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది. సనపల త్రినాధరావు ఆర్‌సిసి పైపులు ఫ్యాక్టరీలో 1000 ఎంఎల్ 14 బీడు చక్రాలను దొంగిలించారు. టి జొన్నవలస పంచాయతీ పరిధి తాళ్లవలస వద్ద సుమారు ఐదున్నర మెట్రిక్ టన్నుల బరువు గల బీడు చక్రాలు చోరీకి గురయ్యాయి. వీటి ఖరీదు సుమారు 6 లక్షలు ఉన్నప్పటికీ తిరిగి మ మౌల్డింగ్ చేయడానికి తొమ్మిది లక్షల వరకు ఖర్చు అవుతుందని త్రినాధరావు తెలిపారు. అలాగే తిమ్మాపురం దరి స్టేడియంకి ఎదురుగా ఉన్న విజయలక్ష్మి కన్స్ట్రక్షన్ కి చెందిన 120 కె.వి జనరేటర్ అదేరోజు చోరీకి గురైంది. అలాగే చింతాడకు చెందిన ఆర్ సిసి పైపులు ఫ్యాక్టరీలో నాలుగు మౌల్డింగ్ చక్రాలను, బొన్న కరుణాకర్‌రావు ఫ్యాక్టరీలో నాలుగు చక్రాలు, సిలగాం సింగువలస కు చెందిన ఫ్యాక్టరీలో నాలుగు చక్రాలు దొంగ తనానికి గురయ్యాయి. వీరంతా ఆముదా లవలస శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫిర్యాదులు చేసినట్లు తెలిసింది. రెండు రోజులుగా క్రైమ్ బ్రాంచ్ పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు నిర్వహిస్తున్నారు. గతంలో ఇదే తరహాలో దొంగతనం జరిగి నప్పుడు రణస్థలం సింగువలసకు చెందిన వ్యక్తులని గుర్తించినప్పటికీ జిల్లాకు చెందిన రాజకీయ నాయకులు ఒత్తిడి కారణంగా సమస్యను రాజీ చేయగలిగారు. ఆర్ సి సి పైపుల ఫ్యాక్టరీలో దొంగతనం జరిగి సుమారు 45 రోజులు కావస్తున్నప్పటికీ నేటికీ వారి ఆచూకీ తెలియలేదు. ఆయా ప్రాంతాల్లో ఉన్న సీసీ ఫుటేజ్ ల ద్వారా తెలుసు కునేందుకు పోలీసులు ఎత్తినిస్తున్నారు.

చంద్రబాబుకు శ్రీశైయన సామాజిక వర్గం సంఘీభావం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును" నిరసిస్తూ మంగళవారం శ్రీకాకుళం నగరంలో చేపడుతున్న నిరాహార దీక్షలలో భాగంగా గార మండల శ్రీశైయన సామాజిక వర్గం ఆధ్వర్యంలో మంగళవారం 21వ రోజు రిలే నిరహార దీక్ష శిబిరంలో పాల్గొన్నారు. ఈ శిబిరంలో మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ, శ్రీకాకుళం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మిదేవితోపాటు నియోజకవర్గ టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఎంత పెద్ద భవనమైన ప్రధాన భూమిక పోషించవలసింది భూమి అని. ఆ విధంగానే ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టేది, రక్షించేది ప్రజలేనని అందుకే తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు అని తెలుగుదేశం పార్టీనీ స్థాపించడం జరిగిందని మాజీమంత్రి గుండ అప్పల సూర్యనారాయణ తెలిపారు. అటువంటి ప్రజాస్వామ్యాన్ని ప్రజలు రక్షించడానికి రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు కలిగి ఉన్నాయని అటువంటి ప్రాథమిక హక్కులును ప్రజాస్వామ్యంలో వాటినీ మార్చడానికి ఎవరికీ అధికారం లేవని, అదే విషయాన్ని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కోకా సుబ్బారావు కూడా ప్రాథమిక హక్కులు ప్రజా హక్కులనీ వాటిని ఎవరూ మార్చడానికి ప్రయత్నం చేయ కూడదని తెలియజేసిన విషయం గుర్తు చేస్తూ, గతంలో ప్రధాన మంత్రిగా పనిచేసిన ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ టైంలో ప్రాథమిక హక్కులను సస్పెండ్ చేయడం వలస ప్రజాగ్రహానికి గురవడం కూడా జరిగిందని, దానివల్ల ప్రభుత్వం కోల్పోవడం కూడా జరిగిందని గుర్తు చేశారు. అందువల్ల విజ్ఞతతో ప్రాథమిక హక్కుల్ని ప్రజాస్వామ్యంలో కాపాడవలసినది ప్రభుత్వాలేనని వాటిని ఎట్టిపరిస్థితుల్లో అణగార్చడానికి ప్రయత్నం చేయకూడదని అదే సందర్భంలో ప్రజలు కూడా నీతివంతమైన పాలన వ్యవస్థ కోసం చిన్న చిన్న త్యాగాలు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈయనతోపాటు నగర టీడీపీ అధ్యక్షులు మాదారపు వెంకటేష్, కైబాడి రాజు, లొట్టి సూరిబాబు, కవ్వాడి సుశీల, నడగాన విజయ తదితరులు ఉన్నారు.

బీసీ, ఎస్సీ కాలనీల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

విశాలాంధ్ర-జలుమూరు: సచివాలయం పరిధి జలుమూరు గ్రామంలోని ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ వీధుల్లో మంగళవారం ఉదయం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణ దాస్, సిఇసి సభ్యురాలు ధర్మాన పద్మ ప్రియ హాజరయ్యారు. ఇంటింటికి తిరిగి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అన్న విషయాన్ని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. జలుమూరు గ్రామంలో ప్రధానంగా వీధుల్లో రోడ్లు, ఇంటింటికి కోళాయి పథకాన్ని విస్తరించాలని కోరారు. కాగా వీధుల్లో దాసన్నకి బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమానికి జలుమూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

స్పందించిన విద్యుత్ సిబ్బంది

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : స్థానిక బంగ్లా రోడ్‌లో ఓ టెలీఫోన్ పోల్‌ను ఆధారం చేసుకుని విధ్యుత్ కనెక్షన్లను ఇళ్ళకు అందించారు. పోల్ క్రింది భాగం త్రుప్పు పట్టిపోవడం, కోతుల వల్లన టెలీఫోన్ పోల్ ఒరిగిపోయి నేలమట్టమయ్యే స్థితికి చేరింది. గమనించిన స్థానిక యువకుడు కోళ్ళ శ్యామ్ సుందర్ విధ్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం అందిచాడు. తక్షణం స్పందించిన విధ్యుత్ సిబ్బంది అక్కడికి చేరుకుని ఆ ప్రాంతంలో టెలీఫోన్ పోల్ ఆధారంగా ఇళ్ళకు వెళ్ళిన కనెక్షన్లను మళ్లించి పాడైపోయి పడిపోయిన పోల్‌ను తొలగించారు. సకాలంలో పోల్‌ను తొలగించి కనెక్షన్‌లు పున:ర్థురించకుంటే రైల్వేస్టేషన్‌కు వెళ్ళే మార్గం కావడం, సమీపంలో చిన్నారుల రాకపోకలు ఎక్కువ ఉంటుండటంతో చెప్పుకోలేని ప్రమాదాలు జరిగే అవకాశం ఉండేదని, లైన్‌మేన్ నారాయణరావు, అసిస్టెంట్ లైన్‌మేన్లు కిరణ్, శ్రీకాంత్, సిబ్బంది బుల్లు స్పందించడంపట్ల స్థానికులు అభినందించారు.

చూడి ఆవులుపై రైతులు ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలి

పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్‌కుమార్

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: పాడిరైతులు చూడి ఆవులపై ముఖ్యంగా నెలల నిండిన ఆవులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కురుడు పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. సంతబొమ్మాళి మండలం యర్నాగుల పేట (ఆనందపురం) గ్రామానికి చెందిన యర్నాగుల మాధవరావుకు సంబందించిన తొమ్మిదిమాసాలు నిండిన చూడిఆవు రెండురోజులుగా ప్రసవవేదనతో ఇబ్బంది పడుతుండడంతో మంగవారం కురుడు పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్‌కు సంప్రదించి వైఎస్సార్ పశువైద్య సంచార వాహనం ద్వారా కురుడు పశువైద్యశాలకు తీసుకువచ్చారు. డాక్టర్ కిరణ్ చూడి ఆవును పరిశీలించి ఆవు గర్భంమెలితిరిగిందని, ఒక రోజు క్రితమే దూడ మరణించిందని నిర్ధారణకు పచ్చి ఈ విషయం రైతుకు చెప్పి శస్త్రచికిత్స చేసి దూడను బయటకు తీయాల్సి వస్తుందని లేకుంటే ఆవు కూడా మృతి చెందుతుందని రైతు మాధవరావుకు చెప్పటంతో ఆయన అంగీకరం మేరకు ఆవుకు శస్త్రచికిత్స చేసి మృతి చెందిన మగదూడను బయటకుతీశారు. ప్రస్తుతం ఆవు క్షేమంగా ఉంది. దీంతో గ్రామస్థులు డాక్టర్ కిరణ్‌కు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన పాడిరైతులకు పలు సూచనలు చేశారు.

కోరం అవసరం లేదు : సర్పంచ్

గ్రామ పంచాయతీ హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : గ్రామసభ నిర్వహణకు కోరంతో అవసరం లేదు. మిగతా రాష్ట్రాలలో కోరం లేకపోతే వాయిదా పడుతుంది. ఒక్క మన రాష్ట్రంలో సెక్షన్ 6 క్లోజ్ 5 ప్రకారం కోరం లేకపోయినా గ్రామ సభ నిర్వహించవచ్చు. ఇతర రాష్ట్రాలలో గ్రామసభలో చర్చించిన విషయాలు ఆమోదించి ప్రతిపాదన తయారు చేయొచ్చు కానీ మన రాష్ట్రంలో సెక్షన్ 6 క్లాజు 5 ప్రకారం గ్రామ సభలో చర్చించిన విషయాలు మరల పంచాయితీ పాలకవర్గ సమావేశంలో చర్చించి ఆమోదించాల్సి ఉంటుందని సర్పంచ్ అరవల రామ్ ప్రతాప్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నైర గ్రామ పంచాయతీ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్షన్లతో పాలన సాగుతుందే తప్ప గ్రామ పంచాయతీ లకు స్వేచ్ఛ లేకుండా హక్కులను ప్రభుత్వం హరించిందన్నారు. గ్రామ సభలో ప్రధానంగా పంచాయతీకి సంబంధించిన పోరంబోకులు, గ్రామ కంఠాలు గ్రామ పంచాయతీ ఆధీనంలో ఉంటే పర్యవేక్షణ ఉండేదని, ఇటీవల కాలంలో సర్వే పేరుతో వాటిని రెవెన్యూ కు బదిలీ చేశారన్నారు. అనంతరం గ్రామ కంఠాలు, పోరంబోకు భూములు వాటిని ఎవరు ఆక్రమించుకున్నారనే విషయాలు పై ప్రధానంగా గ్రామ సభలో చర్చించారు. ఎన్ ఆర్ జి ఎస్ లేబర్ బడ్జెట్ ఎంత ? పంచాయితీకి వస్తున్న పనులు ఏ విధంగా పెంచుకోవాలి ? అదేవిధంగా ప్రజలుకి అందిస్తున్న సంక్షేమం సేవల వివరించడం జరిగింది. ఈసభలో మండల ఏపీఓ, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేదవాడికి వైద్యం అందాలి

టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ వాణి

విశాలాంధ్ర-టెక్కలి : ప్రతి పేదవాడికి వైద్యం అందాలని ముఖ్య ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభించారని టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ వాణి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షతో గ్రామాల్లోకి వైద్య నిపుణులు వెళ్లి ప్రజల ఆరోగ్య అవసరాలను గుర్తించి పరిష్కరించేలా జగనన్న ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పల్లె నిద్ర కార్యక్రమాలు చేపట్టారని త్వరలో పల్లె నిద్ర కార్యక్రమంలో పాల్గొంటానని అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పాలన కొనసాగిస్తున్నారని, చంద్రబాబు అరెస్టుపై ప్రజల్లో ఎటువంటి స్పందన లేదని అధారాలతో దొరకబట్టి అరెస్టులు చేశారని తెలుగుదేశం వాళ్ళు ప్రభుత్వం కావాలని చేసినట్టు ప్రచారం చేసుకుంటున్నారని ఇది ప్రభుత్వ చర్య కాదని స్కిల్ డెవలప్మెంట్ కుంభకోణంలో పక్క ఆధారాలు దొరకడంతోనే బెయిల్ రాకుండా అరెస్టు అయ్యారని చేసిన తప్పును కప్పిపుచ్చుకోపడానికి ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని తప్పు చేయకుంటే భయపడడం ఎందుకని తప్పు చేశారు కనుకే జైల్లో ఉన్నారని అన్నారు. ఈమెతో పాటు పార్టీ నాయకులు, ఎంపీపీ, సర్పంచులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వైద్య శిబిరాలు విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా పట్టణంలో పలు ప్రాంతాల్లో వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ ఛైయిర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. మంగళవారం కౌన్సిల్ సమావేశ మందిరంలో కమీషనర్ రమేష్‌తో కలసి సచివాలయాల అడ్మిన్ సెక్రటరీలు, హెల్త్ సెక్రటరీలు, వాలంటీర్లు, ఆర్పీలు తదితరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైయిర్‌పర్సన్ మాట్లాడుతు ఈ రోజు వరకు ఆరోగ్య సురక్షపై ప్రజలకు ఏ మేరకు అవగాహన కల్పించారని ప్రశ్నించారు. ఎంత వరకు సర్వే చేశారని? టెస్టులు ఎంత వరకు జరిగాయని వాలంటీర్లు, హెల్త్ సెక్రటరీలు, అడ్మిన్‌లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, 95%వరకు సర్వే పూర్తి చేయడం జరిగిందని సిబ్బంది తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఛైయిర్‌పర్సన్ పిలుపునిచ్చారు. 5వ తేదీన 5,6,7,8,9,10,11,12,1314,15 వార్డులకు సంబంధించి పంజా వీధి మున్సిపల్ స్కూల్లో, 11వ తేదీన 1,2,3,4,23,16,17,19,19,20,21,22 వార్డ్ లకు సంబంధించి కాదాలక్ష్మికాంతం మున్సిపల్ బాలికోన్నత పాఠశాలల్లో జరగబోయే వైద్య శిబిరాలకు పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చేలా చర్యలు తీసుకుని విజయవంతం చేయాలని అన్నారు.